# విగ్రహాలపై కాదు.. ప్రజా పాలనపై దృష్టి పెట్టాలి

- తెలంగాణ తల్లి విగ్రహం మార్పుతో ప్రజల మనోభావాలకు దెబ్బ
- అనవసరంగా ప్రజాధనాన్ని వృథా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే బతుకమ్మను లేకుండా చేస్తారా..!?
- తెలంగాణ ప్రజల మనోభావాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆగ్రహం



**కొత్తగూడెం, డిసెంబర్08(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ తల్లి విగ్రహం మార్పుతో ఉద్యమాల ఊపిరిగా సాగిన తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలకు దెబ్బ తీసినట్టేనని, విగ్రహాలపై కాదు ప్రజా పాలనపై దృష్టి పెట్టాలని, విగ్రహాల మార్పుతో అనవసరంగా ప్రజాధనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వృథా చేస్తున్నదని, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే బతుకమ్మను లేకుండా చేస్తారా..!? అని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహాల రూపకల్పనలో మార్పులు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానా అనవసరంగా ఖర్చు పెట్టాల్సి వస్తుందని పేర్కొన్నారు. విగ్రహాలను మార్చడం వల్ల ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని, రాష్ట్ర సంస్కృతిని చాటిచెప్పే అనేక అంశాలు ఇందులో కనిపించడం లేదని అన్నారు. కొత్త విగ్రహం కిరీటంతో సహా అసలు డిజైన్‌లో ఉన్న అనేక కీలక లక్షణాలు లేవని, తెలంగాణ ఆత్మగౌరవానికి, స్వయం పాలనకు ప్రతీక అయిన కిరీటం తొలగించారని, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే సంప్రదాయ పూల పండుగ బతుకమ్మను లేకుండా చేశారన్నారు. తెలంగాణ ప్రజలకు భావోద్వేగ, సాంస్కృతిక సున్నితత్వం కలిగించే విగ్రహంలో చేసిన మార్పులను రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం తయారీకి ప్రొఫెసర్ జయశంకర్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వంటి దిగ్గజాలు సహకరించారని గుర్తు చేశారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, ఇది వివాదాన్ని మరింత పెంచుతుందని హెచ్చరించారు. ఈ విగ్రహాన్ని ఎంతో గౌరవంగా ఉంచుకునే తెలంగాణ ప్రజల మనోభావాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, ఈ చిహ్నానికి అనవసరమైన మార్పులు జరగకుండా చూడాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు. విగ్రహాలపై కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని హితవు పలికారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం









**కొత్తగూడెం, డిసెంబర్08(కెరటం ప్రతినిధి)**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడపలో ఐఎన్టీయూసి ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో హాజరైన వారు మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో అంచెలంచలుగా చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నుంచి 25 రోజులలోనే రెండు లక్షల లోపు అప్పు ఉన్న 22,22,067 మంది రైతులకు రూ. 18 వేల కోట్లు చెల్లించిందన్నారు. గత ప్రభుత్వం రెండు సార్లు రుణమాఫీ చేసి 21 వేల కోట్లు రైతులకు చెల్లించిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానిదన్నారు. ఎన్నికల్లో సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చాం దానిని అమలు చేస్తున్నామని, వారం లోపల రైతులు అకౌంట్లో ఆ డబ్బులను వేసామన్నారు. ప్రాజెక్టుల ద్వారా ఒక ఎకరం కూడా ఎండకుండా పంటలకు నీరు అందించామని అన్నారు. పదివేల కోట్లు చెల్లించి సీతారామ ప్రాజెక్టు మిగతా నీటిపారుదల ప్రాజెక్టులను నిధుల దుబారా లేకుండా బాధ్యతతో సకాలంలో పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. గతంలో కంటే పంటల విస్తీర్ణం, దిగుబడి పెరిగిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా రూ. 10440 కోట్లు చెల్లించామని, గతంలో గిట్టుబాటు ధర కల్పించడం లేదని ధర్నాలు చేసిన రైతుల చేతులకు బేడీలు వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని, కల్లాల మీద ప్రాణాలు వదిలిన రైతులను గత ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ, కనీసం పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఇదే వేదికపై సన్న వడ్లకు లక్షా 19వేలు పొందిన కట్టా సాంబశివరావు, 62 వేలు బోనస్ పొందిన ముగితే కరుణాకర్ మాట్లాడుతు ధాన్యం అమ్మిన రెండు రోజుల్లోనే తమకు బోనస్ వచ్చిందని తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ నర్సింహారావు, మాజీ సర్పంచ్‌లు కళావతి, జగదాంబ, పెనగడప నాగరాజు, పేపర్ల దుర్గారావు, మాలోత్ లక్ష్మణ్, కట్టా సంతోష్, కోరం కృష్ణ, నసీరుద్దీన్, మన్నే శ్రీనివాస్, ఆకిరెడ్డి వెంకన్న, కట్టా శ్రీను, మన్నెం వెంకటేశ్వర్లు, గురుమూర్తి, కట్టా వెంకయ్య, గోరె బాబు, అల్లి వినయ్, అజ్గర్, జలిల్, లడ్డా , మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## 'అమ్మ పేరు' తో మొక్కలు నాటిన చిన్నారులు

**కొత్తగూడెం, డిసెంబర్08(కెరటం ప్రతినిధి)**



ప్రపంచ పర్యావరణ దినం సందర్భంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఏక్ పేడ్ మా కే నామ్' పేరున ప్రారంభించిన ప్రచార ఉద్యమంలో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని పలువురి చిన్నారులు మొక్కలు నాటారు. సన్మాన అవార్డు గ్రహీతలకు, ప్రముఖులకు బొకేల బదులు మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఎంతో కృషి చేస్తూ, చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు ప్రకృతి హరిత దీక్షలు ఇచ్చి మొక్కలు నాటించిటమే కాకుండా ప్లాస్టిక్ కవర్స్ వాడకుండా కాటన్ బ్యాగ్స్ వాడాలని, వన్యప్రాణుల సంరక్షణ కోసం పిచ్చుకలకు గూళ్లు పెట్టి వాటిని సంరక్షించాలని, ప్రకృతిని సంరక్షించడానికి తన వంతు బాధ్యతగా ప్రకృతి గురించి విశేష సేవలు అందిస్తున్న మొక్కల రాజశేఖర్ ద్వారా హరిత దీక్ష తీసుకున్న ముచ్చ. సుప్రియ, రమేష్ దంపతుల కుమారుడు ముచ్చ యశ్విన్, కెరటం డిజిటల్ ఎడిషన్ జర్నలిస్ట్ జల్ది శామ్, వినీల దంపతుల కుమారుడు జల్ది నిర్వాన్ష్ వారి అమ్మ పేరుతో మొక్కను నాటారు. భూ గ్రహాన్ని మెరుగైందిగా మలచడంలో అందరు వారి వంతు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. దేశంలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.





## వ్యాస డిజిటల్ కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

**హైదరాబాద్, డిసెంబర్08(కెరటం ప్రతినిధి)**

వీర్ అభిమన్యు కల్చరల్ అసోసియేషన్ ద్వారా వ్యాస డిజిటల్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమము ప్రారంభోత్సవము ఈరోజు జరుపబడ్డది ముఖ్య అతిథిగా ఠాకూర్ అమర్ సింగ్ బిజెపి కార్వాన్ కాన్స్టెన్సీ ఎమ్మెల్యే కాన్స్టెటెన్ బిజెపి, ప్రసాద్ వ్యాస డిజిటల్ కేంద్ర నిర్వాకులు, బిజేవైఎం నేషనల్ ట్రెజరర్ అస్సాం స్టేట్ ఇంచార్జ్ వారి సహకారంతో ముఖ్య ఉద్దేశము ఈ సభ యొక్క ముఖ్య ఉద్దేశ్యము పాఠశాల నుండి ఉన్నత కళ వరకు వారికి భవిత తరాలుకొరకు ఉపయోగం పడే కోర్సులను ఉన్నత అందించడానికి మన సంస్థ వీర అభిమన్యు కల్చరల్ అసోసియేషన్ ఉన్నారా వైభోగ ఉద్దేశంతో తీసుకో రావడానికి నాంది పలకడం జరిగినది దీనికి మూల కారణము ఈ సంస్థ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటల నుండి రాత్రి పాఠశాలలో చదువుకొని ఈ సంస్థ ఆధ్వర్యంలో ఉన్నత పదవులు భవిష్యత్తు అందుకొని ఉన్నారు ఇందులో భాగంగా వీర అభిమన్యు కల్చరల్ అసోసియేషన్ ఉన్నారా వైభవ్వానికి ముందుకు తీసుకొని వెళ్లడానికి వ్యాస డిజిటల్ కేంద్ర వారు తోడ్పడుతున్నారు గౌరవనీయులైన శ్రీ పి యం సాయి ప్రసాద్ గారు బీజేవైఎం నేషనల్ ట్రెజరర్ అస్సాం స్టేట్ ఇంచార్జ్ వారి యొక్క ఆధ్వర్యం లో వ్యాస డిజిటల్ కేంద్ర ట్రస్టు నిర్వహింప బడుతుంది మన సంస్థ ద్వారా ఐదో తరగతి నుండి డిగ్రీ వరకు చదువుతున్న పిల్లలందరికీ వ్యాస డిజిటల్ కేంద్రం ద్వారా కంప్యూటర్ అందించడానికి ముందుకు వచ్చారు మనము కూడా వారికి సహకారం తీసుకొని భవిష్యత్తులో %శ్రీ%వివిధ కోర్సుల్లో కంప్యూటర్ నాలేజ్ ఇవ్వగలరని సంకల్పంతో మన ముందుకు వచ్చారు మరి వారి యొక్క ముందుచూపుకు వీరభిమన్యు కల్చరల్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలుపుచున్నాము.